# 54

# దేవుడు దుర్మార్గులను గద్దించును

## (యెషయా 56:9-57:21)

యెషయా 56:9–57:21లో, దుష్ట నాయకులు ఖండింపబడుచున్న విషయమున్నది. వ్యభిచారి లేక వేశ్యసంతానమునకును దేవుని కుటుంబ మొత్తమునకు మధ్య గల తారతమ్యము 57వ అధ్యాయం యొక్క ప్రధాన ఇతివృత్తమై యున్నది.[1] బబులోను బానిసత్వము నుండి యూదా విమోచింపబడుట, సేవకుని ద్వారా పాపదాసత్వము నుండి కలుగు అంతకు మించన విమోచన మరియు విడుదలకు ముందుఛాయగానున్నది.

### దుర్మార్గపు నాయకులు గద్దింపబడిరి (56:9–12)

పొలములోని సమస్త జంతువులారా,
అడవిలోని సమస్త మృగములారా,
 భక్షించుటకు రండి.
వారి కాపరులు గ్రుడ్డివారు వారందరు తెలివిలేనివారు
వారందరు మూగకుక్కలు మొరుగలేరు
కలవరించుచు పండుకొనువారు నిద్రాసక్తులు.
కుక్కలు తిండికి ఆతురపడును, ఎంత తినినను
 వాటికి తృప్తిలేదు.
ఈ కాపరులు అట్టివారే వారు దేనిని వివేచింపజాలరు
వారందరు తమకిష్టమైన మార్గమున పోవుదురు
ఒకడు తప్పకుండ అందరు స్వప్రయోజనమే విచారించుకొందురు.
వారిట్లందురు – నేను ద్రాక్షారసము తెప్పించెదను
మనము మద్యము నిండారులగునట్లు త్రాగుదము రండి
నేడు జరిగినట్టు రేపు మరి లక్షణముగా జరుగును.

ఒక సమాంతర ప్రయోగములో, "పొలములోని సమస్త జంతువులు, అడవిలోని సమస్త మృగములు" వచ్చి భక్షించుటకు పిలువబడినవి (వచనం 9). అవి దేనిని (లేక ఎవరిని) భక్షించవలసి యున్నది? ఈ ప్రవచనములోనే, అడవి మృగములు వచ్చి యూదాను మ్రింగివేయవలసినదిగా దేవుడు సెలవిచ్చుచున్నాడని యిర్మీయా ప్రవక్త పలికాడు (యిర్మీయా12:7–9). "గ్రుడ్డివారై" యుండిన "కాపరులు," "మూగ కుక్కలు," మరియు "వివేచనలేని కాపరులు" గూర్చిన ఒక గద్దింపుతో ఈ అధ్యాయం ముగియుచున్నది (వచనాలు 10, 11). ఈ వచనములలో, యెషయా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తన కాలమందలి నాయకులను గద్దించునట్లు మరలుటకు అవకాశమున్నది. ఆయన బబులోను చెరకు గల కారణాలను గద్దించాడు.

"వారందరు తమకిష్టమైన మార్గమున పోవుదురు, ఒకడు తప్పకుండ అందరు

స్వప్రయోజనమే విచారించుకొందురు" అని ప్రవక్త యూదా నాయకుల గూర్చి రచించాడు. అది వారు మొత్తానికే దేవుని మార్గముల విషయమై ఏమాత్రము ఆలోచన చేయకపోవుట గూర్చిన ఎంతో విచారకరమైన వ్యాఖ్యానమై యున్నది! ప్రజల గూర్చి చింతించుటకు బదులుగా, నాయకులు నానాటికి మద్యంతో మత్తెక్కిన మైకంలో తిరుగాడుచున్నారు (వచనం 12). ఇదే ఇంద్రియసుఖాసక్తి అతిగా గల వైఖరి నేడు అనేక మంది జీవితాల్లో స్పష్టముగా కనబడుచున్నది.

## ప్రజల తిరుగుబాటు గద్దింపబడినది (57:1–13)

### మరణించుచుండిన నీతిమంతులను వారు పట్టించుకొనలేదు (57:1, 2)

ఈ వచనముల ఇతివృత్తమును, అనగా విగ్రహారాధన వలన కలుగు శాపము గూర్చి బోధించుట, యెషయా కాలములో అవసరమై యుండినది. విశ్వసనీయులై ప్రభువును వెంబడించు కొద్దిమందిలో వెదకక అన్యమతారాధన జరిగించువారిలో నీతిని వెదకుచుండి విభజింపబడిన సమాజము స్పష్టముగా సూక్ష్మపరిశీలన గావింపబడుచున్నది. 8:11–20లో చిత్రీకరింపబడినట్లు, విశ్వసనీయముగా దేవుని వెంబడించువారికిని విగ్రహారాధికులకును మధ్య గల ఈ విభజన, యెషయా బహిరంగముగా నిందించిన విషయమునకు నేపథ్యమును సమకూర్చినది. ఈ వాక్యభాగములో, విభజనలు ఏర్పడుటకు కారణమైన నైతిక నియమములను గూర్చి ("కర్ణపిశాచిగలవారు" మరియు "కిచకిచలాడి గొణుగు మంత్రజ్ఞుల" యొద్ద విచారించుట కూడ) యెషయా బోధించాడు. అయితే ఇక్కడ వాస్తవముగా అభ్యసింపబడుచుండిన విషయములను ఆయన ఖండించుచున్నాడు.

దేవుని యెడల విశ్వసనీయమైనవాడుగా నుండిన వాని మరణమును యెషయా మొదట వర్ణించాడు.

> నీతిమంతులు నశించుట చూచి యెవరును దానిని
>     మనస్సున పెట్టరు
> భక్తులైనవారు తీసికొనిపోబడుచున్నారు
> కీడు చూడకండ నీతిమంతులు కొనిపోబడుచున్నారని
>     యెవనికిని తోచదు.
> వారు విశ్రాంతిలో ప్రవేశించుచున్నారు
> తమకు సూటిగానున్న మార్గమున నడచువారు
> తమ పడకలమీద పరుండి విశ్రమించుచున్నారు.

"నీతిమంతులు నశించుట చూచి, యెవరుని దానిని మనస్సున పెట్టరు" అని ప్రవక్త చెప్పుచున్నాడు (వచనం 1). దైవభక్తిలేనివారిలో ఎటువంటి ఆందోళన గాని సానుభూతిగాని లేనేలేదు. ఏదిఏమైనా, "కీడు చూడకుండ నీతిమంతులు కొనిపోబడుచున్నారు" అని ప్రవక్త అటుతరువాత చెప్పుచున్నాడు. అది చెరగా కొనిపోబడుటకు మునుపటి రోజుల గూర్చిన ఒక ప్రస్తావనయై యుండి దేవునికి లోబడినవారు వారి పట్టణము మరియు దేశము విధ్వంసము చేయబడినందు వలన ఏర్పడిన భయంకరమైన పరిస్థితుల నుండి తప్పింపబడవలసినవారై యున్నారని సూచించుచున్నది. యెరూషలేము పతనమైనప్పటికీ, అందరు నాశనము

కారు ఏలయనగా నీతిమంతులు "విశ్రాంతి లోనికి ప్రవేశించుదురు." యెషయా నిత్య జీవమును గూర్చి సంపూర్ణమైన ప్రత్యక్షత కలిగియుండనప్పటికిని, మరణించుటతోనే అంతా అంతమైపోలేదని ఆయన అర్థంచేసికొన్నాడు. "వారు తమ పడకలమీద పరుండి విశ్రమించుచున్నారు" అని ఆయన నీతిమంతుల గూర్చి చెప్పుచున్నాడు (వచనం 2). పడక ఒక సమాధి గల చోటు అని ఇది పరోక్షంగా ఉదహరించి చెప్పబడిన సూచనయై యున్నది.[2]

### వారి విగ్రహారాధన మరియు ఆధ్యాత్మీక వ్యభిచారము (57:3-10)

మంత్రప్రయోగపు కొడుకులారా,
  వ్యభిచార సంతానమా,
వేశ్యాసంతానమా, మీరిక్కడికి రండి.
మీరెవని ఎగతాళి చేయుచున్నారు?
ఎవని చూచి నోరు తెరచి నాలుక చాచుచున్నారు?
మీరు తిరుగుబాటు చేయువారును
  అబద్ధికులును కారా?
మస్తచావృక్షములను చూచి పచ్చని ప్రతిచెట్టు
  క్రిందను కామము రేపుకొనువారలారా,
లోయలలో రాతిసందుల క్రింద పిల్లలను చంపువారలారా,
నీ భాగ్యము లోయలోని రాళ్లలోనే యున్నది
అవియే నీకు భాగ్యము, వాటికే పానీయార్పణము
  చేయుచున్నావు
వాటికే నైవేద్యము నర్పించుచున్నావు.
ఇవన్నియు జరుగగా నేను ఊరకుండదగునా?
ఉన్నతమైన మహాపర్వతముమీద
  నీ పరుపు వేసికొంటివి
బలి అర్పించుటకు అక్కడికే యెక్కితివి
తలుపువెనుకను ద్వారబంధము వెనుకను
నీ జ్ఞాపకచిహ్నము ఉంచితివి
నాకు మరుగై బట్టలు తీసి మంచమెక్కితివి
నీ పరుపు వెడల్పుచేసికొని నీ పక్షముగా వారితో
  నిబంధన చేసితివి
నీవు వారి మంచము కనబడిన చోట దాని
  ప్రేమించితివి.
నీవు తైలము తీసికొని రాజునొద్దకు పోతివి
పరిమళద్రవ్యములను విస్తారముగా తీసికొని
నీ రాయబారులను దూరమునకు పంపితివి
పాతాళమంత లోతుగా నీవు లొంగితివి
నీ దూర ప్రయాణముచేత నీవు ప్రయాసపడినను
అది అసాధ్యమని నీవనుకొనలేదు
నీవు బలము తెచ్చుకొంటివి గనుక నీవు సొమ్మసిల్లలేదు.

న్యాయప్రవర్తనగల వారికి భిన్నముగా, చెరుపుచేయువారి గూర్చి యెషయా చెప్పుచున్నాడు. మొదట పేర్కొనబడిన "మంత్రగత్తె" (వచనం 3), తనను తాను ప్రేతాత్మల అదుపునకు అప్పగించుకొనిన స్త్రీయై యుండినది. ఈమె లోకాతీత సమాచారమును శాసనవిరుద్ధమైన ఆత్మీయ ఉనికిగలవరి యొద్ద వెదకుచుండినది. "శకునము చెప్పుదానిని బ్రదుకనియ్యకూడదు" అని మోషే ధర్మశాస్త్రము ఉద్ఘాటించి చెప్పుచన్నది (నిర్గమకాండము 22:18). "వ్యభిచారి" మరియు "వేశ్య" – విగ్రహారాధన అభ్యసింపబడుటను సూచించుచుండవచ్చును. బయలు దేవతారాధనలో ప్రబలియుండినట్లు, దొంగచాటు లైంగిక సంబంధములు కూడ ఇందులో ఒక భాగమే. ఎలాగైనా, అది దేవుని యెడల, ఆయన మాత్రమే ఆరాధింపబడవలసియున్నవాని యెడల, గల విశ్వాసఘాతుకమును చిత్రీకరించుచున్నది.

దేవుని యెడల విశ్వసనీయులై యుందురని ఆయనతో ప్రమాణము చేసికొని అట్టి ప్రమాణములను చులకనగా ఎంచువారు "తిరుగుబాటుచేయు వారును అబద్ధికులునైనవారి పిల్లలై" యున్నారు (వచనం 4). ఇది బుద్ధిపూర్వకముగా ఎవరు చెప్పినా వినకుండా చేసిన పాపమును సూచించుచన్నది.

5వ వచనంలో కనానీయుల మతవిధానమునకు సంబంధించిన రెండు కోణాలు అగుపించుచున్నవి. "మస్తచావృక్షములు, పచ్చని ప్రతి చెట్టు"తో సహసంబంధము కలిగియుండి, (సంతాన) ఫలదీకరణ మతారాధికుల సంస్కారాలు, చెరకు పూర్వము విస్తారంగా అభ్యసింపబడుచుండినవి.[3] "లోయలలో రాతిసందుల క్రింద" పిల్లలను "చంపుట" మొలెకు, నర బలులను అతిగా ఆశించుచుండిన దేవతారాధికుల స్వభావమై యుండినది.[4]

"లోయలోని రాళ్లు" మరియు "భాగ్యము" అను పదములు హెబ్రీ భాషలో ఒకే హల్లుల (*hlk*) ఉచ్చారణ గల వర్ణక్రమమైనను అవి వేర్వేరు అచ్చులతో వ్రాయబడుట ఆసక్తికరమైన అంశమై యున్నది. జే. అలెక్ మోటెయిర్ ఇలా చెప్పుచున్నాడు, "దైవికమైన గొప్ప *hēleq* (భాగము: కీర్తనలు 16:5; 119:57) ను *hālāq* గా, జీవమును రాయిగా, సత్యమును స్థిరబుద్ధిలేని వంచనగా, మార్చుట ఎంత విపరీతమైన వక్రబుద్ధి కదా!"[5] విగ్రహారాధికులైన ప్రజలు వంచనను వెంబడించుటకు నిర్ణయించుకొన్నారు. గనుక వారు విగ్రహారాధనకు తగిన భయంకరమైన పర్యవసానములను ఎదుర్కొందురు. దైవభక్తిగలవారు కీర్తనకారునితో సహా ధైర్యముతో ఈ క్రింది విధంగా రూఢిగా చెప్పగలరు, "యెహోవా, నీవే నా భాగము; నీ వాక్యముల ననుసరించి నడచుకొందునని నేను నిశ్చయించుకొని యున్నాను" (కీర్తనలు 119:57). "భాగము," మరుసటి భావములో, జీవిత విధానమును ఎంపిక చేసికొనిన తీరును సూచించుచున్నది.

ఉన్నతమైన స్థలములలో బలులనర్పించుట (వచనం 7) – బయలు మరియు అష్తారోతు దేవతలు, కనానీయుల వ్యవసాయ మరియు (సంతాన) ఫలదీకరణ సంబంధమైన దేవతారాధన గూర్చిన ప్రస్తాపనయై యున్నది. "నీ జ్ఞాపక చిహ్నము ఉంచితివి" (వచనం 7సి) – వారి లైంగిక అవినీతి వ్యాపార ప్రచార ప్రకటనగా, ప్రజల చేత వారి ఇళ్లల్లో ప్రదర్శింపబడిన ఏదో ఒక విధమైన అన్యమతారాధికుల చిహ్నమును సూచింపవచ్చును.[6] ఈ అన్యమతారాధనను అభ్యసించుట, వారు దేవుని పట్ల కలిగియున్న తమ విశ్వసనీయతను ప్రదర్శించుటకు వారి ద్వారబంధములపై లేఖనములను వ్రాయుటతో ఎంత తీవ్రముగా ఘర్షణ పడుచున్నదికదా! (ద్వితీయోపదేశకాండము 6:4–9 చూడుము.)

“నీవు తైలము తీసికొని రాజు నొద్దకు పోతివి” (వచనం 9) – మొలెకు యొద్దకు వెళ్లుట గూర్చిన ఒక ప్రసక్తి యుండగలదు. “రాజు” – ఈ పదము యొక్క హెబ్రీ ఉచ్ఛరణ వర్ణక్రమమునకు లిప్యంతరీకరణము (ఒక భాషయందలి పదములను వేరొక భాషలోని అక్షరములతో యథాతథముగా వ్రాయుట) *melek* అయి యున్నది. ఎలాగైనా, విగ్రహములను పూజించుటకు ప్రజలు పలువైపుల పరుగులు తీయుచుండిరి. వారి మతారాధన ఆభ్యాసములలో వ్యక్తమగుచుండిన మూర్ఖత మరియు నిష్ప్రయోజనము గూర్చి తలపోయటకు వారు ఏమాత్రమును సమయము తీసికొనలేదు; లేదంటే, “అది అసాధ్యము” అని వారు ఖచ్చితంగా చెప్పియుందురు (వచనం 10).

## వారి విగ్రహములు నిస్సహాయులై యుండినవి (57:11–13)

ఎవనికి జడిసి భయపడినందున ఆ సంగతి
మనస్కరింపకపోతివి?
నీవు కల్లలాడి నన్ను జ్ఞాపకము చేసికొనకపోతివి
బహుకాలమునుండి నేను మౌనముగా
నుండినందుననే గదా
నీవు నాకు భయపడుట లేదు?
నీ నీతి యెంతో నేనే తెలియజేసెదను, నీ క్రియలు
నీకు నిష్ప్రయోజనములగును.
నీవు మొఱ్ఱపెట్టునప్పుడు నీ విగ్రహముల గుంపు నిన్ను తప్పించునేమో
గాలి వాటినన్నిటిని ఎగరగొట్టును గదా?
ఒకడు ఊపిరి విడిచినమాత్రమున
అవియన్నియు కొట్టుకొనిపోవును
నన్ను నమ్ముకొనువారు దేశమును
స్వతంత్రించు కొందురు
నా పరిశుద్ధ పర్వతమును స్వాధీనపరచుకొందురు.

11వ వచనంలోని అలంకారిక ప్రశ్న – “ఎవనికి జడిసి భయపడినందున ఆ సంగతి మనస్కరింపకపోతివి? నీవు కల్లలాడి నన్ను జ్ఞాపకము చేసికొనక పోతివి?” – విగ్రహారాధనలో గల విడ్డూరమైన మూర్ఖత్వమును మరొక పర్యాయము నొక్కివక్కాణించుచున్నది. యూదా దేశ ప్రజలు వారి ఆలోచనలను జీవము గల దేవుని వైపు గాక విగ్రహముల వైపునకు మళ్లించారు. వారి “నీతి” (వచనం 12) దేవుని మార్గమును (మతమును) అన్యమతారాధన అభ్యాసములతో పరస్పరము కలిసిపోవుటపై ఆధారపడియుండిన అబద్ధపు నీతియై యుండినది. “అవి నీకు నిష్ప్రయోజనములు” అని దేవుడు సెలవిచ్చాడు. “నీతి” అని వారు చెప్పుకొనినది వాస్తవమునకు హేయమైనదై యుండినది. వారి “విగ్రహముల గుంపు” (వచనం 13) వారు ఎంత మొరపెట్టినను వారిని విడిపించలేకపోయినది. ఒకే ఒక “నమ్మదగిన చోటు” దేవుని యందు కలదు.

## విశ్వసనీయులైనవారు ఓదార్చబడిరి కానీ దుర్మార్గులకు నెమ్మది లేదు (57:14-21)

యూదా చేసిన తిరుగుబాటునుబట్టి దేవుడు గద్దించిన పిదప విశ్వసనీయమైన శేషమునకు ఓదార్పును కలుగజేయు మాటలు పలుకుటకు మొదలు పెట్టాడు. ఆయన ప్రజలు పయనించు మార్గములలో నున్న సమస్త ఆటంకములు తొలగింపబడవలెనని ఆయన ఆజ్ఞాపించాడు. ఆయన మహోన్నతమైన పరిశుద్ధ స్థలములో మాత్రమే కాదు గాని వినయముగలవారి యొద్దను దీనమనస్సుగలవారియొద్దను నివసించునని చెప్పుచు ఆయన వారికుండిన సందేహములను భయములను తొలగించాడు. ఆయన కోపమునకు హద్దున్నది; అలా కానట్లయితే, వారి ఆత్మలు క్షీణించిపోవును. ఉప్పెనవలె కదలుచున్న సముద్రముతో పోల్చబడిన దుర్మార్గుల దురవస్థ గూర్చి ఆయన నొక్కి చెప్పాడు. ఆయన పలికిన చివరి పలుకు ఆగ్రహము కాదు; మరివిశేషంగా, ఆయనయందు నమ్మకముంచువారికి ఆయన స్వస్థతను, ఓదార్పును, మరియు సమాధనమునిచ్చునని చప్పాడు.

-ఎత్తుచేయుడి ఎత్తుచేయుడి
త్రోవను సిద్ధపరచుడి, అడ్డు చేయుదానిని నా జనుల
    మార్గములోనుండి తీసివేయుడి
అని ఆయన ఆజ్ఞ ఇచ్చుచున్నాడు.
మహా ఘనుడును మహోన్నతుడును
పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు
    ఈలాగు సెలవిచ్చుచున్నాడు
-నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో నివసించువాడను
అయినను వినయముగలవారి ప్రాణమును
    ఉజ్జీవింపజేయుటకును
నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును
వినయముగలవారియొద్దను దీనమనస్సుగలవారియొద్దను
    నివసించుచున్నాను.
నేను నిత్యము పోరాడువాడను కాను
ఎల్లప్పుడును కోపించువాడను కాను
ఆలాగుండినయెడల నా మూలముగా
    జీవాత్మ క్షీణించును
నేను పుట్టించిన నరులు క్షీణించిపోవుదురు.
వారి లోభమువలన కలిగిన దోషమునుబట్టి నేను
    ఆగ్రహపడి వారిని కొట్టితిని
నేను నా ముఖము మరుగుచేసికొని కోపించితిని
వారు తిరుగబడి తమకిష్టమైన
    మార్గమున నడచుచు వచ్చిరి.
నేను వారి ప్రవర్తనను చూచితిని
వారిని స్వస్థపరచుదును వారిని నడిపింతును
వారిలో దుఃఖించువారిని ఓదార్చుదును.
వారిలో కృతజ్ఞతాబుద్ధి పుట్టించుచు
దూరస్థులకును సమీపస్థులకును సమాధానము సమాధానమని చెప్పి
నేనే వారిని స్వస్థపరచెదనని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

భక్తిహీనులు కదులుచున్న సముద్రమువంటివారు
అది నిమ్మళింపనేరదు
దాని జలములు బురదను మైలను పైకివేయును.
దుష్టులకు నెమ్మదియుండదని నా
    దేవుడు సెలవిచ్చుచున్నాడు.

"ఎత్తుచేయుడి, ఎత్తుచేయుడి, త్రోవను సిద్ధపరచుడి" (వచనం 14), అని దేవుడు సెలవిచ్చాడు. ఆయన "పరిశుద్ధమార్గము (35:8–10) వంటి, ఆటంకము లేవియు లేని ఒక రాజమార్గము గూర్చి ప్రస్తావించుచుండెను.

"మహా ఘనుడును మహోన్నతుడను" అని దేవుడు సూచింపబడుట (వచనం 15) యెషయా ప్రారంభంలో చూచిన దేవుని దర్శనమును (6:1) మనకు గుర్తుచేయుచున్నది. "నిత్యనివాసియైనవాడు" అను మాటలను "నిత్యుడగు తండ్రి" (9:6) అను పదబంధమువంటి "నిత్యత్వమంతటిలో నివసించుచున్నవాడు" అని ఎడ్వర్డ్ జే. యంగ్ అనువదించాడు.[7] మన దేవుడు "మహోన్నతమును పరిశుద్ధమునైన స్థలములో మాత్రమే గాక," "వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును" ఆయన వినయముగలవారి యొద్దను దీనమనస్సుగలవారితోను సహా వసించును. "యెహోవా మహోన్నతుడైనను ఆయన దీనులను లక్ష్యపెట్టును" అని కీర్తనకారుడు చెప్పుచున్నాడు (కీర్తనలు 138:6). "ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును" అని యాకోబు క్రైస్తవులను విజ్ఞప్తిచేయుచున్నాడు (యాకోబు 4:10).

ఆయన ప్రజలు తిరుగుబాటుదారులై యుండినప్పటికిని, దేవుడు తన కృపాతిశయము చొప్పున, "నేను నిత్యము పోరాడువాడను కాను, ఎల్లప్పుడును కోపించువాడను కాను" అని సెలవిచ్చుచున్నాడు (వచనం 16), "పోరాడుట" అనునది 51:22లో నిర్మాణాత్మకముగా ఉపయోగింపబడి యుండగా, ఇక్కడ ఇశ్రాయేలు దుష్టత్వముపై దేవుని ఉగ్రత కుమ్మరింపబడుటను సూచించుచూ, వ్యతిరేకార్థకముగా ఉపయోగింపబడినది. పశ్చాత్తాపపడువారికి తీర్పు తరువాత కనికరము చూపబడును. దేవుని ఉగ్రత యొక్క నిగ్రహము ఎల్లప్పుడు ఆయన ప్రేమపై ఆధారపడియుండును.

పరిశుద్ధుడైన దేవుడు "దోషము"ను లేదా ఎవరైనను "తమకిష్టమైన మార్గమున నడుచుచు, తిరుగబడుటను" ఎన్నడు అలక్ష్యము చేయడు (వచనం 17). నిజముగా, దేవుడ "వాని ప్రవర్తనను చూసాడు" (వచనం 18) ఏలయనగా దుర్మార్గుల పాపములు స్పష్టముగా అందరికి తెలిసినవై యుండినవి. యెషయా గ్రంథమందంతటను, వారి దుర్మార్గతనుబట్టి యెషయా ప్రజలను గద్దించుచుండెనని మనము చూచియున్నాము. ఏదిఏమైనా, ఆయన యొద్దకు మళ్లువారందరిని "స్వస్థపరచుటకును" "దుఃఖించువారిని ఓదార్చుటకును" దేవుడు ఎల్లప్పుడు సిద్ధముగా ఉన్నాడు (వచనం 18).

ఆ తరువాత, "సమాధానము, సమాధానము" (వచనం 19) అని పునఃరుక్తమగుట హెబ్రీ రచయితలు సర్వోత్తమమైన దానిని వ్యక్తము చేసిన విధానమును ప్రతిబింబించుచున్నది. ఇది అతి గొప్ప "సమాధానము"ను దాని నిండైన మేరను వర్ణించుచున్నది. దేవుని "సమాధానము" ప్రతి ఒక్కరికిని, "దూరస్థులకును సమీపస్థులకును" అందుబాటులో ఉన్నది. ఎఫెస్సీయులకు

2:17లో ఈ వచనమును ఉల్లేఖించుచు దానిని యేసుకు అన్వయించుట ద్వారా పౌలు ప్రస్తావించినట్లుగా ఈ సమాధానము సమాధానాధిపతి, అనగా మన ప్రభువైన యేసుక్రీస్తు, వలన కలిగినది.

నీతిమంతులు సమాధానము కలిగియుండగా, "దుష్టులకు నెమ్మదియుండదు" (వచనం 21). మరి విశేషంగా ఉప్పెన వలె ఉప్పొంగుచు, "బురదను మైలను" పైకివేయునట్లు కదలుచుండు సముద్రముతో పోల్చబడియున్నారు (వచనం 20). ఈ వ్యాఖ్యానములో గల సత్యము మన చుట్టూర ఉన్న లోకమందంతటను ఎంత వాస్తవముగా ప్రతిబింబించుచున్నదో మనము గమనించుచునే యున్నాము. ద్వేషము, అసూయ, మరియు దుష్టత్వము మొదలగునవి. ప్రజలలో ఎడతెరపిలేకుండా కల్లోలమును కలిగించుచున్నవి. విచ్ఛిన్నమైన కుటుంబాలు మరియు జీవితాలు మన జీవిత బాటలో మనకు ఎన్నో కన్పిస్తాయి. ఏదిఏమైనా, జీవంపోసినవాడు ఆయన యొద్దకు మళ్లువారందరిని స్వస్థపరచి పునఃస్థాపిస్తాడు. ఈ విభాగము దీనికి ముందటి విభాగములోని 40–48 అధ్యాయములలో గల అవే ముగింపు మాటలతో ముగియుచున్నది: " 'దుష్టులకు నెమ్మదియుండదని' నా దేవుడు సెలవిచ్చుచున్నాడు" (వచనాలు 21; 48:22 చూడుము).

---

సూచనలు

[1]J. Alec Motyer, *The Prophecy of Isaiah: An Introduction & Commentary* (Downers Grove, Ill.: InterVarsity Press, 1993), 469. [2]కీర్తనలు 139:8 చూడుము. [3]ద్వితీయోపదేశకాండము 12:2; 1 రాజులు 14:23; యిర్మీయా 2:20; 3:6, 13 చూడుము. [4]ఈ సిగ్గుచేటైన అభ్యాసము గూర్చి ఏదైన ఒక బైబిలు నిఘంటువులో చూడుము. 2 రాజులు 23:10; యిర్మీయా 32:35 కూడ చూడుము. [5]Motyer, 473. [6]నేను ఒక బృందముతో కూడ ఎఫెస్సు పట్టణమును సందర్శించిప్పుడు, వేశ్యా గృహమునకు నడిపించు మార్గమును సూచించుచుండిన ఒక గుర్తు పట్టణము యొక్క ప్రధాన వీధిలో చెక్కబడి యుండుటను మా మార్గనిర్దేశకుడు మాకు చూపించాడు. [7]Edward J. Young, *The Book of Isaiah,* vol. 3, The New International Commentary on the Old Testament (Grands Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 410.

---

## వాక్యభాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

### ❖❖❖ పాడుపడ్డస్థితి యొక్క సంకేతములు ❖❖❖
### (అధ్యాయం 57)

ఏదైన ఒక సమాజము పతనము వైపు పరుగెత్తుచున్నదని మనకెలా తెలుస్తుంది? దాని అర్థిక వ్యవస్థ విఫలమైనప్పుడు తెలుస్తుందా? నేల నింగి కలిసినట్లు కనబడువైపు కనుదృష్టి మళ్లించినట్లయితే యుద్ధం ఏదో పొంచియున్నట్లున్నదే అని అస్పష్టంగా గోచరించినప్పుడు దానిని ఎదుర్కొనుటకు సైన్యము సిద్ధంగా లేదని నీవనుకొన్నప్పుడు తెలుస్తుందా? ప్రకృతిసిద్ధమైన వైపరీత్యాలు దయాదాక్షిణ్యములు ఏమాత్రమునులేని బలముతో సంభవించి పట్టణంలోని దాదాపుగా అన్ని భౌతిక నిర్మాణములను సర్వనాశనము చేసినప్పుడు తెలుస్తుందా? ఆశ్చర్యకరముగా, ఈ విషాదాంతములలోని ఏదియు ఈ అధ్యాయములో

పేర్కొనబడలేదు. సమాజము యొక్క అసలైన నిర్మాణములు స్వభావ రీత్యా ఆధ్యాత్మికమైనవై యున్నవనియు; అవి లేనప్పుడు లేక అవి అవినీతిమయమైనప్పుడు, సమాజము తొట్రిల్లుచూ పాడైపోతుందనియు ముందుగానే భావించుచున్న చిత్రమొకటి మనముందున్నది. యెషయా ఈ సత్యమును 57వ అధ్యాయంలో ఎలా తెలియజెప్పుచున్నాడు?

ఈ అధ్యాయం మనకు ఈ సత్యమును ఎలా తెలియజెప్పుచున్నది?

*నీతిమంతుడు మరుగైనప్పుడు లేక అరుదైనప్పుడు, ఒక సమాజము ఛిన్నాభిన్నమగుచున్నదని అది తెలియజెప్పుచున్నది.* "నీతిమంతులు నశించుచున్నారు" అను విలాపముతో మన ముందున్న అధ్యాయం మొదలగుచున్నది (వచనం 1ఎ). ఏలీయా దేవుని అగ్ని రథముపై ఆకాశమునకు ఆరోహణమైనప్పుడు ఎలీషా చూచుచు, "నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే" అని కేకలువేసాడు (2 రాజులు 2:12). ఏలీయా ఇశ్రాయేలువారికి నిజమైన బలమైయుండెనని ఎలీషా యుక్తముగా గుర్తించాడు. ఈ ఒక్కడే ఇశ్రాయేలువారికి దాని సైన్యము మరియు సైనికుల కంటె ఎంతో ఎక్కువ బలమునై యుండెను. వారు నివసించు ప్రతి సమాజమునకు నీతిమంతలు ఎంతో బలమునై యుందురు.

*ఇంతేగాక, ఆధ్యాత్మిక ఆందోళన విదితముగా అగుపించనట్లయితే, ఈ సమాజము విఫలమగుచున్నదని ఒకరు చెప్పగలరని, ఈ అధ్యాయం మనకు తెలియజెప్పుచున్నది.* దేవుని విషయమై మరియు ఆయన ఉద్దేశముల గూర్చి ఎవరైనాగాని యథార్థముగా చింతిస్తున్నారా? దేశములోని నీతిమంతులు నశించుచున్నారను వాస్తవము చాలినంత చెడువారైయుండినది, కానీ ఈ దుస్థితిని ఎవరూ పట్టించుకొనకపోవుట దానిని మించిన విషాదాంత వార్తయై యుండినది. నీతి కనబడకుండా పోవుచుండిన విషయమును ఏ ఒక్కరైనను మనస్సున పట్టించుకొని ఖిన్నుడు కాలేదు (వచనం 1). "భక్తులైనవారు తీసికొనిపోబడుచున్నారు, కీడు చూడకుండ నీతిమంతులు కొనిపోబడుచున్నారని యెవనికిని తోచదు" అని యెషయా చెప్పుచున్నాడు (వచనం 1బి). "ఏ ఒక్కరైనను ప్రార్థించుటలేదనునది ఒక విషాదాంతమైన విషయము కాదు; ప్రార్థించాల్సిన అవసరత ఉన్నదని ఏ ఒక్కరైనను గుర్తించకపోవుటయే విషాదాంతమై యున్నది" అని ఒకరన్నారు.

*మరొక పరిస్థితి మరియు సందర్భములో, సమాజములోని ప్రజలు ప్రాథమికంగా సౌకర్యసౌలభ్యముల వెంటబడినప్పుడు అది విఫలమగుచున్నదని మనము ఆమోసు ద్వారా తెలిసికొనగలము.* ఆమోసు దినములలో ప్రజలేమిచేయుచుండిరి? వారి జీవన శైలి ఎలా ఉండినది? "సీయోనులో నిర్విచారముగా నున్నవారికి శ్రమ మరియు షోమ్రోను పర్వతములమీద నిశ్చింతగా నివసించువారికి శ్రమ; ... దంతపు మంచముల మీద పరుండుచు పాన్పులమీద తమ్మును చాచుకొనుచు, ..." అని ఆమోసు చెప్పుచున్నాడు (ఆమోసు 6:1-4). వాస్తవమునకు అది బహు గొప్పగా ఆందోళన చెందవలసినదను పిలుపు ఇవ్వబడుచుండిన సమయమై యుండగా, ప్రజలంతా విశ్రాంతిగా విరామము తీసికొనుచు, వారి స్వంత కోరి-కలను నెరవేర్చుకొనుచుండిన ప్రశాంతమైన పరిస్థితిలో నిమగ్నమైయుండిరి.

*దేవునిని మర్చిపోయిన సమాజము నిస్సందేహముగా అది సమాధివైపు పరుగెత్తుచున్నది.* "ఎవనికి జడిసి భయపడినందున ఆ సంగతి మనస్కరింపకపోతివి? నీవు కల్లలాడి నన్ను జ్ఞాపకము చేసికొనకపోతివి?" అని దేవుడు ప్రశ్నించుచున్నాడని మనము ఈ అధ్యాయంలో

గమనించగలము (వచనం 11). "నీతి జనములు ఘనతకెక్కుటకు కారణము, పాపము ప్రజలకు అవమానము తెచ్చును" అని సామెతలు 14:34 సెలవిచ్చుచున్నది. దేవుడే నిజమైన వాస్తవమై యున్నాడు; గనుక ఈ వాస్తవమును అలక్ష్యముచేయు ఏ వ్యక్తియైనను, ప్రజలైనను, లేదా దేశమైనను అవినీతిమయమై ఏమాత్రమును విలువలేనివారగుదురు.

మన మనస్సులు ఆయన విధానములను అంగీకరించవలెనని దేవుడు మనతో ఎల్లప్పుడు వాదించడు. దేవుడు ఒకనిని వాని తుచ్ఛమైన స్వంత ఎంపికలకు అప్పగించు ఒక రోజు వస్తుంది. వాడు వాని స్వంత పాపముల మూలమున శిక్షింపబడుటకు అనుమతించును. "భక్తిహీనులు కదలుచున్న సముద్రమువంటివారు, అది నిమ్మళింపనేరదు, దాని జలములు బురదను మైలను పైకివేయును, 'దుష్టులకు నెమ్మదియుండదని' నా దేవుడు సెలవిచ్చుచున్నాడు" అని యెషయా వ్రాయుచున్నాడు (వచనాలు 20, 21). దుష్టత్వము దండనకు దారితీయును, దండన దుఃఖమునకు దారితీయును.